కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
బుధవారం 14 ఫిబ్రవరి 2024 8 పేజీలు

## గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా అత్యుత్తమ సేవలనందించారు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



(వివరాలు 2లో)



# మహాజాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య వేములవాడ

వచ్చే నెల 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ పట్టణంలో అదనపు కలెక్టర్ పి.గౌతమితో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, (మిగతా 2లో)



# నేటి నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## - బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములు నేటి నుండి అనగా తేది.14-02-2024 బుధవారము నుండి 21-02-2024 బుధవారము వరకు జరుగును. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహణలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది .కరీంనగర్ పట్టణాన్ని విద్యుత్ అలంకారాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



### చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన

# శ్రీ మహాసరస్వతి అమ్మవారు

## - మరో బాసరల.. దివ్య క్షేత్రంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయం

## - 14న వసంత పంచమి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

దక్షిణ భారతదేశంలో ప్ర ప్రథమంగా శ్రీ మహాదుర్గాదేవి, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మ వార్లతో కరీంనగర్‌లో కొలు వుదీ రిన మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహా శక్తి ఆలయం. దేవాలయం లో జరిగే విశిష్ట పూజలు, ముగ్గురు అమ్మవార్ల దివ్య దర్శ నాల కోసం వచ్చే భక్త జనులతో తెలంగాణ రాష్ట్రానికి (మిగతా 2లో)



### బీఆర్ఎస్, కాంగ్రెస్

# ప్రజాసంక్షేమాన్ని విస్మరించాయి

- ప్రజల కోసం కొట్లాడింది మేమైతే ఓట్లేమో కాంగ్రెస్‌కు వేస్తారా?
- కోనరావుపేట మండలంలో సాగిన ప్రజాహిత యాత్ర
- దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ నిత్యం కృషి చేస్తున్నారు
- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య కోనరావుపేట



2లో

# ఏఐటీయుసి నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రం

## - ఈనెల 16న సమ్మెను విజయవంతం చేయాలి పిట్టల సమ్మయ్య

**సూర్య శంకరపట్నం**

ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయాలంటూ శంకరపట్నం మండలంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక మండల తాసిల్దార్ జోగిని పెల్లి అనుపమ కు ఎస్పైకి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధును విజయవంతం చేయగలరని శంకరపట్నం మండలం కార్మికుల సోదరి సోదరులకు హమాలీలకు మధ్యాహ్న భోజనం భవనిర్మానం అంగన్వాడి ఆశ వర్కర్లు ఆటో యూనియన్ రైతులు కూలీలు వ్యవసాయ కార్మికులు కార్మికులందరూ కోరారు, శంకరపట్నం



మండలంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు ర్యాలీ ధర్నా కార్యక్రమం జరుగును కావున దేశవ్యాప్తే.ధర్నా కార్యక్రమాన్ని మండల కార్మికులు విజయవంతం చేయగలరు అలాగే నరేంద్ర మోడీ 44 కోడు లాను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల పొట్టను కొట్టారన్నారు భాగంగా పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి 60 ఏళ్లు పైబడిన అందరికీ ఫించనివ్వాలి విద్యుత్ సమారన బిల్లు 2022ను ఉపసవారించాలి ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 కు పెంచాలి రూపాయిలు 800 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలి పెండింగ్లో ఉన్న అన్ని వేతనాలు చెల్లించాలి జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలి ధరల పెరుగుదలను అరికట్టాలి ఆహార వస్తువులు నిత్యవసరాల వస్తువులు పై జీఎస్టిని ఉపచారించాలి పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంటగ్యాసులపై కేంద్ర ఎక్సైజ్ సుంకం తగ్గించాలి అని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షులు బొజ్జ సాయిలు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కన్నం సదానందం ఆటో యూనియన్ కార్మికులు దొమ్మేటి వెంకటస్వామి కనుక కుమార్ దేవుని కుమార్ రాజు పిల్లి సంపత్ పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎయిడ్స్ కంట్రోల్ టీ సాక్స్ మరియు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కళాజాత కార్యక్రమం నిర్వహించారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం లో అంబెడ్కర్ చౌరస్తా వద్ద సాయంకాలం జన జాగృతి వేదిక గడ్డం రమేష్ కళాబృందం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పట్ల ప్రతి మనిషి అవగాహనతో కూడిన చైతన్యం కావాలనే ఉద్దేశంతో ప్రజలకు ఏ రీతి లో చెప్తే అర్థమవుతుందో కళాజాత బృందం ద్వారా కళాకారుల నాటికలు పాట ల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాకారులు గంగాధర్ నాయక్, స్వామి, సుమన్, రూప, రాజేందర్, శంకర్, ఎండి రజాక్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కార్మికులు కూలీలు ప్రజలు స్థానిక కళాకారులు పాల్గొన్నారు.

# అక్రమ బొగ్గు లారీ పట్టివేత..

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం కన్నాల గ్రామ శివారులోని ఇటుకబట్టీకి అక్రమంగా బొగ్గు తరలిస్తుండగా సింగరేణి విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. సింగరేణి సెక్యూరిటీ అధికారి లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం భూపాల్ పల్లి కేటీకే ఓసీపీ 3 నుండి అర్జీ 3 ఏరియాలోని ఓసీపీ 1 కు బొగ్గు అక్రమ రవాణా చేస్తుండగా విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టి పట్టుకున్నారు. రెండు లారీల్లో బొగ్గు తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. రెండు లారీల్లో సుమారు 10 టన్నుల బొగ్గు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇటుక బట్టీ లో నిల్వ ఉన్న సుమారు 200 టన్నుల బొగ్గును గుర్తించి సీజ్ చేశారు. మొత్తం బొగ్గు విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని సింగరేణి అధికారులు తెలిపారు.

# ఉద్యమకారులకు అన్యాయం

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ నియోజకవర్గ ఇంచార్జీ లు కనకం కుమార స్వామి, ఊకంటి మల్లాచార్యులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ఏనాడు ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమి పోషించిన ఉద్యమకారుల జీవితాల గురించి పట్టించుకోలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయిన తర్వాత మరోసారి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఓడించేందుకు పల్లె పల్లెకు వెళ్లి ప్రజలను మరోసారి చైతన్య పరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు పోట్టాల మల్లేష్, పి. పెరుమాండ్ల సంతోష్, సదానందం, దేవునూరి అంకూస్, కనకం సాగర్, శంకర్, అఫ్జల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు.. విజ్ఞాన కేంద్రాలు

## - చైర్మన్ : నక్క శ్రీనివాస్ యాదవ్

**సూర్య - మానకొండూర్:**



గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మండలంలోని చెంజర్ల గ్రామంలోని యాదవ సంఘ భవనంలో నక్క వెంకటమ్మ యాదవ్, యాదగిరిస్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్నీ వారు ప్రారంభించారు. యాదవ సంఘం భవనాన్ని గ్రంథాలయంగా మార్చడానికి అన్నివిధాలుగా కృషి చేసిన చెంజర్ల గ్రామ యాదవ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని పరీక్షల్లో రాణించేందుకు కాంపిటేటీవ్ పరీక్షల బుక్స్ సమకూర్చామన్నారు. యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిననా గ్రంథాలయాన్ని, విద్యార్థులతో పాటు యువకులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులు లైబ్రరీ కావాలని అడగ్గానే బుక్స్ సమకూర్చిన ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ తో పాటు ఉమేష్ ను ఎంపీటీసీ గడ్డి రేణుక-గణేష్ తో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శులు శ్రీనివాస్, కొమురయ్య, ప్రణయ్, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేశ్,లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, ,మాజీ సర్పంచ్ మర్రి కొండయ్య, ప్రశాంతి,మల్లేశ్, ఉప సర్పంచ్ కైలాసం, రాజు, మేకల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, లక్ష్మణ్, సదయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# మామిడాలపల్లి లో వైభవంగా రథోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 12వ వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా మంగళవారం మయూరగిరి పీఠాధిపతులు శతాధిక ప్రతిష్ఠాపన ఆచార్యులు శ్రీ నమిలకొండ రమణ చార్య ఆధ్వర్యంలో సుదర్శన యజ్ఞం, బలిహరణం, రథో త్సవం, సామూహిక పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామికి మొక్కులు చెల్లించి, ప్రదక్షిణలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చైర్మన్ దాచేపల్లి సత్య నారాయణ, పండితులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఏసిపి గా సిహెచ్ శ్రీనివాస్ జీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్ ఏసిపి గా సిహెచ్ శ్రీనివాస్ జీ ని బదిలీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు హుజురాబాద్ ఏసిపి గా పనిచేసిన లక్కిరెడ్డి జీవన్ రెడ్డిని డిజిపి కి అటాచ్ చేశారు. కాగా ఏసీపి గా బదిలీపై వస్తున్న శ్రీనివాస్ జీ గతంలో జమ్మికుంట, ఎల్కతుర్తి, హుస్నాబాద్ సిఐ గా విధులు నిర్వహించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ట్రాన్స్ జెండర్

**సూర్య, వీణవంక**



సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షతతో ఏ పని చేసిన హేళన చేసేవారు. అన్ని సవాళ్లను ఎదుర్కొని సమాజంలో బ్రతుకు తుండగా ఓ నిరుపేద కుటుంబానికి ట్రాన్స్ జెండర్ ఆర్థిక సాయం అందజేసి అండగా నిలవడంతో మానవతా విలువలు ఇంకా బ్రతికే ఉన్నాయనే దానికి ఉదాహరణగా ఈమె నిలిచింది. వివరాల ప్రకారం..... వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరె రాజు అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన గాజుల హరిత(ట్రాన్స్ జెండర్) మృతుని కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయి వారిని పరామర్శించి సంతాపం తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన వంతు సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించి ఉదారతను చాటుకుంది. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో ముందుకు వచ్చి చేతనైన సాయం చేయాలని కోరారు.

# ఎక్సైజ్ సీఐ దుర్గా భవాని బదిలీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఎక్సైజ్ సీఐగా పని చేస్తున్న జి. దుర్గాభవాని హన్మకొండ ఎక్సైజ్ స్టేషన్ కు అధికారులు బదిలీ చేశారు. ఆమె స్థానంలో వరంగల్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంలో సిఐగా పని చేస్తున్న టి. శ్రీనివాస్ ను హుజురాబాద్ కు అధికారులు బదిలీ చేశారు.

# క్రమశిక్షణ తో విధులు నిర్వహించండి

## -ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని, చెడు అలవాట్లకు దూర ంగా ఉండాలని ఏపీఏ. జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి సంస్థ లో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామకాల ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా 178 మంది అభ్యర్థులకు సెంటినరీ కాలనీలోని ఎం.వి. టి.సి. లో శిక్షణ కొరకు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఎంవిటిసి నందు నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఉద్దేశించి ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగం లో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రత తో విధులు నిర్వహించాలని అన్నారు. సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం. డి.బైద్య, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, వి.టి. సి. మేనేజర్ మల్లన్న, డివైఎస్ఈ ఎ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన బోనాల కనుకయ్య s/o మల్లేశం, నివాసము మహాత్మ నగర్ ,తిమ్మాపూర్, కరీంనగర్ గారు, ఎలగందల్ గ్రామం, కొత్తపల్లి (H) మండలము, కరీంనగర్ జిల్లాలో గల సర్వేనెం. 1268/A,1268/B లోని ఎకరం 6. 12 గుంటలు విస్తీర్ణం గల భూమి మరియు సర్వేనెం. 40/D 0.8 గుంటలు మరియు సర్వేసం 55/B 0.28 గుంటలు భూమికి జయింట్ ఓనర్ మరియు హక్కుదారుడు పై తెలుపబడిన భూమికి వాటా కొరకు నా క్లయింట్ బోనాల కనుకయ్య గారు వారి అన్న బోనాల మల్లయ్య మరియు ఇతరులపై గౌరవ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కరీంనగర్ లో పార్టిషన్(విభజన) సుట్ దావా O.S.No. 880/2023 వేసియున్నారు. అట్టి పార్టిషన్ దావాలో గౌరవ మూడవ అదనపు సివిల్ జడ్జ్ గారు O.S.No 880/2023, Sn. IA.No.668/2023 ద్వారా ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసినారు.కావున పై తెలుపబడిన నా క్లయింట్ భూమికి సంబంధించి ఎవరు కూడ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు.ఒక వేళ జరిపినచో వారికి ఎటువంటి భూమిలో హక్కు సంక్రమించదు. మరియు నా క్లయింట్ తీసుకోబోయే చట్ట రీత్య చర్యలకు బాధ్యులు కాగలరు.

ఇట్లు

**ఆర్.కిరణ్ సింగ్ అడ్వకేట్**

H.No. 3-5-249, అజ్మత్ పురా,కరీంనగర్.

# అక్రమనిర్మాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు

**సూర్య -కోరుట్ల**

పట్టణంలోఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్ , రెవెన్యూ డివిజనల్ అధికారి ,మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అనుమతికి విరుద్ధంగా నిర్మించిన, అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సభ్యులచే మంగళవారంతొలగించడం జరిగినది. ఇందులో భాగంగా శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఉత్తరం దిక్కున నాళాను ఆక్రమించిన నిర్మాణం ను, 22వ వార్డ్ లో రోడ్



పై నిర్మించిన ర్యాంప్ ను ,సాయి బాబా టెంపుల్ వెనక ఆది రాస్తా లో నిర్మిస్తున్న నిర్మాణం లను తొలగించడం జరిగినది. అలాగే హై కోర్ట్ ఆదేశాల మేరకు జవహర్ రోడ్ లో సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన చౌహాన్ లలిత నిర్మాణం పై తగు చర్యలు తీసుకొని తొలగించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ పి పి ఓ %ూ%. ప్రవీణ్ , టి పి ఎస్ రమ్య , ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు రెవెన్యూ శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, %= ఢ దీ% శాఖ అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కాచారం లో రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మేడిపల్లి**



వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలోని కాచారం గ్రామంలో మంగళ వారం రోజు 5లక్షల రూపాయల ఈ జీ ఎస్ నిధులతో వంగలి కాసిరాం ఇంటినుండి లక్మా రమేష్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్,ఎంపీటీసీ లక్ష్మి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేషెట్టి గంగాధర్,బడుగు పోచయ్య,బడుగు నర్సయ్య,పట్నం రాములు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న వృత్తుల్లో శిక్షణ తీసుకోవాలి

**-జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి. సత్తమ్మ**

**సూర్య జగిత్యాల**



మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో ఉపాధి శిక్షణ పొందాలని జగిత్యాల జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ అన్నారు. రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖ, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంకల్ప్ కార్యక్రమంలో బాగంగా మంగళవారం జగిత్యాల పట్టణంలోని సుఖీభవలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో నైపుణ్య శిక్షణ స్వయం ఉపాధి వేతన ఉపాధి పై అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృత్తి నైపుణ్యా నిపుణులు వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పట్టణానికి చెందిన దాదాపు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-మున్సిపల్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి**

**సూర్య- కోరుట్ల**



పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిశుభ్రత వారోత్సవాల సందర్భంగా వార్డులోని వీధులను శుభ్రం చేశారు. మురికి కాలువలోని మురికిని తీసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తో అనేక వ్యాధులు దూరమవుతాయన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్త బండికి అందించాలని ప్రజలను కోరారు. ఇంట్లో చెత్తను రోడ్లపై మురికి కాలువలలో వేయకూడదని తడి పొడి చెత్త డబ్బాలు పోగు చేసి చెత్త బండికి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ రమేష్, ఆటో డ్రైవర్ పసుల సాయి, మున్సిపల్ కార్మికులు తదితరులు ఉన్నారు.

## అయోధ్యకు బయలుదేరిన బిజెపి శ్రేణులు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మండలం లోని బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున అయోధ్య రామమందిరం దర్శనార్థం మంగళవారంఎంపీ అరవింద్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డైరెక్ట్ ట్రైన్ ను నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో భాగంగా మండల అధ్యక్షులు పంచరి విజయ్ మాజీ సర్పంచ్ లు తుకారాం గౌడ్ లింగారెడ్డి.సుదర్శన్ నరేందర్ సురేష్ గౌడ్ ఆనంద్ రాజు మదన్ సంజీవ రెడ్డి మల్లారెడ్డి విజయ్ కార్యకర్తలు వెళ్తున్నారు ఇ సందర్భంగా మండల శాఖ బిజెపి తరుపున ప్రత్యేకంగా ట్రైన్ వేయించిన.ఎంపీ అరవింద్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.



## తిరుమలాపురం ఎమ్మార్పీస్ గ్రామ కమిటీ ఎన్నిక

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం తిరుమలపురం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ని మంగళవారం ఎన్నుకున్నారు. గొల్లపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరుమలపురం గ్రామ కమిటీ నియమించారు. గ్రామ అధ్యక్షులు గాజుల మహేందర్, ఉపాధ్యకులు పరిగెల వంశీ, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శి బరిగల మహేష్, అధికార ప్రతినిధి నేరెళ్ల రామ్, సంయుక్త కార్యదర్శి నలువల సతీష్, కార్యదర్శి కట్కూరి రాజు, కార్యవర్గ సభ్యులు ఆదిత్య, బిరుదుల రాజు, బరిగల కమలాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భీమ్ రాజు పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కొలగాని తిరుపతి బరియల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల16న గ్రామీణభారత్ బంధులో పాల్గొంటాం

**- జిల్లా కలెక్టర్ కు ఏఐటీయూసి సమ్మె నోటీస్**

**సూర్య జగిత్యాల టౌన్**



ఈనెల 16 న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె ,గ్రామీణ భారత్ బంధులో మేము సైతం పాల్గొంటామని గిడ్డంగుల హమాలి లేబర్ కాంట్రాక్ట్స్ సహకార సంఘం సభ్యుల పక్షాన ఏ ఐ టీ యూ సి నాయకులు మంగళవారం కలెక్టరేట్ ఏ ఓ కు సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, ప్రజా, కార్మిక,రైతు కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జయింట్ ఫ్లాట్ఫర్మ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు ,కార్మిక, వివిధ రకాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత స్థాయిలో కార్మికసమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంధు పాటించాలని పిలుపునిచ్చాయని ఏ ఏఐటీయూసీ నాయకులు శ్రీగాధ దేవదాసు, వెన్న మహేష్ లు తెలిపారు. అందుకు గిడ్డంగుల సంస్థ కార్మికులం సైతం సమ్మెలో పాల్గొంటున్నామని అధ్యక్షులు జాడి తిరుపతి,దుర్గయ్య, శ్రీనివాస్ లు ఏ ఓ కు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు. జెఈఈ మెయిన్స్

## ఫలితాల్లో మెరిసిన మాస్ట్రో విద్యార్థినిలు

**సూర్య, కోరుట్ల టౌన్**




జెఈఈ మెయిన్స్ సెషన్ 1 మంగళవారం విడుదలైన ఫలితాల్లో పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు అలిశెట్టి శ్రీనిధి, అచ్చ భువన కృతి జాతీయ ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు , జగిత్యాల జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ రాజేష్, అధ్యాపక బృందం అభినందించారు.

## జిల్లా స్థాయి పోటీల్లో గొల్లపల్లి విద్యార్థుల ప్రతిభ

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో మంగళవారం జిల్లా స్థాయిలో ఆంగ్ల ఉపాధ్యాయుల సంఘం (ఎల్టా)నిర్వహించిన స్ట్రీమ్ టూ స్పెల్ విజార్డ్ , డ్రామా పోటీలు రెండింటిలోనూ ఆదర్శ పాఠశాల గొల్లపల్లి విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. స్పెల్ విజార్డ్లో ఎ.వర్షిణి గెలుపొందగా, డ్రామా పోటీలో ఎన్.సేజల్, అనిశ్విక్, సాయి సమృద్, సుప్రీత్, నేహశ్రీ బృందం గెలుపొందింది. "ఆపిల్ ఆఫ్ పేరెంట్స్ ఐ" అనే ఆంగ్ల నాటికకు ఈ బహుమతి లభించింది. ఈ నాటికను పాఠశాల ఆంగ్లోపాధ్యాయులు జి.వి.రమణ రచించి మార్గదర్శకత్వం అందించారు. ఎల్టా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ధరందీప్ , అతిథుల చేతుల మీదుగా విద్యార్థులు బహుమతి , ప్రశంస పత్రాలు పొందారు. విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేసారు. ప్రిన్సిపల్ తో పాటుగా వైస్ ప్రిన్సిపల్ కె.నగేష్,ఉపాధ్యాయులు రాకేష్ , ప్రవీణ్ , అన్నపూర్ణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## అయోధ్యకు బయలుదేరిన కోరుట్ల బీజేపీ నాయకులు

**సూర్య, కోరుట్ల టౌన్**



అయోధ్య బాల రాముని దర్శనానికి కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ 13వ తేదీ మధ్యాహ్నం అయోధ్యలో నిర్మించిన భవ్యమైన దివ్యమైన రామ మందిర నిర్మాణంతోపాటు అందులో ప్రతిష్టించిన బాల రాముని విగ్రహ దర్శనానికి కృషిచేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండాపూర్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళ వారం రోజు స్పెషల్ ఆఫీసర్ ఎస్ కే ముభిన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శానిటేషన్ పనులు నిర్వహించారు. గ్రామంలో పాదయాత్రగా వెళుతూ గ్రామ సమస్యలను గుర్తించి శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్,ఎంపీటీసీ మ్యాకల రాజు, ఏ ఎన్ ఎం సత్యవతి,అంగన్వాడీలు విజయ లక్ష్మి,రేఖ, ఆశా వర్కర్లు వాణీ,వసంత,భాగ్య,మహిళా సంఘాల వి ఓ ఏ లు సత్యం రావు, త్రివేణి,మమత,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మ హత్య

**సూర్య ఎండపల్లి**



ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన వెల్గటూర్ మండలం లోని తాల్ల కొత్త పేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం తాళ్ళ కొత్త పేట గ్రామానికి చెందిన ఎల్కటూరి లక్ష్మీ నారాయణ (35) ఆర్థిక సమస్యలతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతిని భార్య సౌందర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 5 లక్షలు తీసుకుని మోసం చేశారు

**- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు**

**సూర్య జమ్మికుంట**

ఒక పెళ్లి విందులో కావాలనే రావికంటి రాజు అనే కౌన్సిలర్ కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడని అవిశ్వాసం సమయంలో రావికంటి రాజు తన దగ్గర ఐదు లక్షలు డబ్బులు తీసుకుని మోసం చేశాడని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ఆరోపించారు తాను ఏమి అవినీతి చేశానో దమ్ముంటే బయట పెట్టండి దేనికైనా నేను సిద్ధం. కౌన్సిలర్స్ అడిగిన డబ్బులు నేను ఇవ్వనందుకే నన్ను బ్లాక్ మెయిల్ చేసి నాపై అవిశ్వాసం పెట్టారని అన్నారు పొనగంటి మల్లయ్య బాగానే నీతులు మాట్లాడుతున్నాడని మీరు నాయిని చెరువు దగ్గర,మడిపల్లి గేటు దగ్గర ఎంత భూమి కబ్జా చేశారో మోత్కులగూడెం ప్రజలు ఎన్ని సార్లు తాసిల్దార్ ఆఫీస్ కి వెళ్ళారో అందరికీ తెలుసన్నారు వ్యక్తిగత అవసరాల కోసం ఎవరు ఎన్ని హత్యలు చేపించారో అందరికి తెలుసు కేసులు తప్పించుకునేందుకు ఎవరు ఎన్ని పార్టీలు ఎన్ని సార్లు మారారో పట్టణ ప్రజలకు తెలుసు అన్ని ప్రజలు గమనిస్తున్నారు ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు కబార్ధర్ అని హెచ్చరించారు తెలుపుతూ తాను ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు.



# ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ స్క్రినింగ్ క్యాంపు ఏర్పాటు చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెల్త్ స్క్రినింగ్ క్యాంపు ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది. హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, ఉద్యోగులను కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. హెల్త్ స్క్రినింగ్ క్యాంపుకు వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ



తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. హెల్త్ స్క్రినింగ్ క్యాంపులో ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్ (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, %స%3 మొదలగు పరీక్షలను ఉద్యోగులకు నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాల ప్రకారం ఉద్యోగులు పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని తెలిపారు. ఈ హెల్త్ చెకప్ స్క్రీనింగ్ క్యాంప్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్, వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్ లు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## త్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్..

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి లోని త్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఈసీ విభాగం అధ్యాపకుడు ఊట్ల శ్రీధర్ కు రాజస్థాన్ లోని జేజేటియు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. పట్టణంలోని శాంతినగర్ చెందిన శ్రీధర్ ఐదు సంవత్సరాలుగా SATELITE IMAGE AUTHORIZATION FOR CHANGE PREDECTION IN ENVIRONMENT WITH AID OF EXTENSIVE SEGMENTATION WITH STATISTICAL MACHINE METHODS అనే అంశంపై పరిశోధన చేస్తూ సాటిలైట్ ఇమేజ్ ప్రాసెసింగ్ యొక్క ప్రభావం వాతావరణం పై సాధ్యాసాధ్యాలను విధానాలను మెళకువలను తెలుసుకోవడానికి దోహదపడుతుందని ఈ అంశంపై పలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను సమర్పించారు. పలు రాష్ట్రాలలో జరిగిన కాన్ఫరెన్స్ లలో తమ యొక్క అంశాన్ని ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన 12వ కాన్వకేషన్ లో డాక్టరేట్ పట్టాను పొందారు. ముఖ్య అతిథులు వెస్ట్ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద బోస్, జార?ండ్ గవర్నర్ సిపి సిపి రాధాకృష్ణన్, రాజస్థాన్ %జీజీఖ% ఛాన్సర్ , వైస్ ఛాన్సర్, చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పొంది జిల్లాకు పేరు తీసుకొచ్చిన శ్రీధర్ ను త్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ మణి, గణేష్, పట్టణ ప్రజలు అభినందించారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తూ అగ్రికల్చర్ అండ్ కోపరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా కమాన్ పూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## కరాటే విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచుతుంది.

### - కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థినిలు తమకు తాము రక్షించు కోవడానికి కరాటే ఎంతో దోహద పడుతుందని, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచుతుందని కాల్వ శ్రీరాంపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు ఈ నెల 11న కరీంనగర్ ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ లో జరిగిన మార్షల్ ఆర్ట్స్ ఆకాడామి అధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించగా బ్లాకు డ్రాగన్ కరాటే స్కూల్ పెద్దరాతుపల్లి ఇన్స్ట్రక్టర్ కరాటే మాస్టర్ ఆషాడపు సారయ్య ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, 9 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్, 12 మంది విద్యార్థులకు రజిత పథకాలు, ఐదు మంది విద్యార్థులు కన్సోలేషన్ పథకాలు సాధించారు. మంగళవారం కస్తూర్బా గాంధీ పాఠశాలలో కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవితో పాటు ఉపాధ్యాయులు బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కరాటే ఎంతో అవసరమని అన్నారు. బాలికల ఆత్మ రక్షణ కోసం గత మూడు నెలలుగా పాఠశాలలోని బాలికలు మాస్టర్ సారయ్య ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతూ కరీంనగర్ లో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను, మాస్టర్ ఆశాడపు సారయ్యను డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సంపత్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ శ్రీదేవి, పాఠశాల చైర్మన్ శనవేన రవి, ఉపాధ్యాయులు సంధ్యారాణి, ఎస్.కె గోరి కరాటే మాస్టర్ ఆషాడపు సారయ్య, కాంగ్రెస్ నాయకులు రానవేన శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో రహదారి మరమ్మతుల పనులు ప్రారంభం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మీర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం రహదారి మరమ్మతులు చేపట్టామని మీర్జంపేట మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ తెలిపారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జ%శీ%పేట గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కొరకు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో రోడ్డు మరమ్మతులను మాజి ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి రహదారి మరమ్మతులు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరగా వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతుల కోసం నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ మొగిలి సదానందం, ఉయ్యాల స్వామి గౌడ్, కలవల జెపాల్ రెడ్డి, మూల తిరుపతి గౌడ్, కేక్కర్ల తిరుపతి, సమ్మక్క-సారాలమ్మ జాతర అభివృద్ధి కమిటీ చెర్మన్ ఉయ్యాల సుమన్ గౌడ్, జాతర కమిటీ చేర్మన్ ఉయ్యాల అశోక్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్, బొంగోని చిరంజీవి, పుప్పాల రవి, ఉయ్యాల శ్రీధర్, బొడ్డుపెల్లి మల్లేష్, మంద శ్రవణ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో... బేటి పడావో

### -సాంస్కృతిక కళాకారుల చే అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగెపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యుల చే పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు , ఆడపిల్లలని పుట్టనిద్దాం... ఎదగనిద్దాం... చదవనిద్ధం, బేటి బచావో బేటి పడావో అని సాంస్కృతిక కళాకారులు కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.మరియు ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది. యువత చెడు మార్గంలో పయనించకుండా మంచి మార్గంలో నడవాలని, నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది మరణాల పాలవుతు న్నారన్నారు. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని, నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, దీకొండ శ్రావణ్, జిన్నరమ, సలేంద్ర రాజన్న, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూములు ఇచ్చుడు ఇష్టం లేకుంటే కోర్టుకు వెళ్ళండి

### - ముత్తారం భూ నిర్వాసితులతో మంథని ఆర్డీఓ హనుమా నాయక్ సమాధానం పై రైతులు ఆగ్రహం

**సూర్య ముత్తారం**

అంతా మా ఇష్టం... మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదు... ప్రభుత్వం చెప్పిన గైడ్ లైన్స్ మాత్రమే మేము పాటిస్తామని, రైతులు మీకు భూములు ఇచ్చుడు ఇష్టం లేకుంటే కోర్టుకు వెళ్ళండని, అంతేగాని మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం తమకు లేదని ముత్తారం భూ నిర్వాసితులతో మంథని ఆర్డీఓ హనుమా నాయక్ సమాధానం చెప్పడంతో రైతులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి (ఎన్ హెచ్- 163) కింద భూములు కోల్పోతున్న రైతులతో మంగళవారం ముత్తారం గ్రామ పంచాయతీలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భూములు కోల్పోతున్న గ్రామంలోని రైతులు సమావేశం కాడికి వచ్చేసరికి ఆర్డీఓ తో పాటు అధికారులు సమావేశం ముగిసిందని చెప్పి వెళ్ళిపోతుండడంతో రైతులు భూ నిర్వాసితులు ఆర్డీవోతో మాకు తగిన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని లేకుంటే భూములు ఇచ్చేది లేదని రైతులు తెలుపగా,



రైతులకు సమాధానం చెప్పాల్సిన ఆర్డీఓ ఆగ్రహంతో మాట్లాడుతూ మీ ఇష్టం ఉంటే ఇవ్వండి... లేకుంటే కోర్టుకు వెళ్ళండి, అంతేగాని నేను చెప్పేదేమీ లేదని దురుసుగా భూ నిర్వాసితులతో మాట్లాడి వెళ్లిపోయాడని రైతులు మీడియాతో మాట్లాడుతూ వాపోయారు. గత సంవత్సరం జూన్ 14-2003 రోజున కూడా భూములు కోల్పోతున్న నిర్వాసితులతో ఆర్డీవో సమావేశం ఏర్పాటు చేశాడని, అప్పుడు తమకు మార్కెట్ లెక్క ప్రకారం భూములకు రేటు కట్టి న్యాయం చేయాలని కోరగా, అలాగే రెవెన్యూ అధికారులు చేసిన సర్వేలో తప్పులు జరిగాయని అర్జీలు చేసుకున్నామని వాటిని పరిశీలించి మీకు న్యాయం చేస్తానని చెప్పి వెళ్లిపోయిన ఆర్డీవో ఇప్పటివరకు వాటిపై పరిశీలన జరిపి మాకు న్యాయం చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాతల ముత్తాతల నుంచి భూములనే నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, మా జీవనాధారమైన భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయమని అడుగుతే రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ తమను చిన్నచూపు చూస్తూ కోర్టుకు పో అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భూములలో సర్వే చేయనీయమని తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లిస్తే తప్ప తమ భూములు ఇస్తామని, లేకుంటే ప్రాణాలు పోయినా కూడా తమ భూములు ఇచ్చి మా బ్రతుకులను నాశనం చేసుకోలేమని రైతులు కరాకండిగా తేల్చి చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీవో పై చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని భూ నిర్వాసితుల రైతులు పింగిలి సుధాకర్ రెడ్డి, నూనెటి కృష్ణ, పింగిలి లింగమ్మ, అనుము మధునయ్య, తాటిపాముల శంకర్, శ్రీను, కమల, వీరారెడ్డి, రాజమల్లు, పింగిలి ప్రభాకర్ రెడ్డి, మందల శ్రీనివాస్, స్రవంతి, పందుల రాజు స్పష్టం కోరారు.

# కరాటే శిక్షణ.. ఆత్మరక్షణ..!

## - గ్రామీణ పిల్లలు.. మెరికల్లో ఘనులు - బంగారు పతకాలు సాధించిన కస్తూర్బా పాఠశాల విద్యార్థులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

చట్టాలెన్ని తెస్తున్నా.. షీ టీంలను నియమిస్తున్నా.. సమాజంలో రోజురోజుకు బాలికలు, యువతులు, మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు, ప్రేమ పేరిట పోకిరిల ఆగడాలు తగ్గట్లేదు. ఇలాంటి పరిస్థితుల నుంచి బాలికలు తమను తాము రక్షించుకునేందుకు, వారిపై జరుగుతున్న దాడుల నివారణకై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని నిర్ణయించింది. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో బాలికలకు కరాటే శిక్షణ ఇస్తూ వారి భవితకు భరోసా కల్పిస్తున్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇటీవల కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలు కరాటే పోటీలో పాల్గొని బంగారు పతకాలు సాధిస్తూ అబ్బుర పరుస్తున్నారు. ఏజెన్సీల ద్వారా కరాటే ఇన్స్టక్టర్లను నియమించుకొని వారికి గౌరవ వేతనము రూ 5 వేల చొప్పున పాఠశాల నుంచి చెల్లించేలా అప్పటి రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి బ్లాక్ డ్రాగన్ కరాటే ఇన్స్టక్టర్ ఆశాడపు సారయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.





**కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ.**

ఈనెల 11న కరీంనగర్ ఆల్ ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 35 మంది కస్తూర్బా గాంధీ విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 9 మంది బంగారు పథకాలు, తొమ్మిది మంది వెండి పథకాలు, 12 మంది రజితం పథకాలు, ఐదు మంది విద్యార్థులు కన్సోలేషన్ పథకాలను సాధించి అబ్బురపరిచారు. విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయినులు, పలువురు అభినందిస్తున్నారు.

**ధీమా పెంచేలా..**

బాలికలకు ఏదైనా అనుకోని ఘటన ఎదురైన సందర్భంలో తమని తాము రక్షించుకునే ఆత్మవిశ్వాసము ధీమా పెంచేందుకు కరాటే శిక్షణ తోడ్పడుతుంది. బాలికలు శిక్షణలో ఉత్సాహంగా పాల్గొంటూ మెలకువలు నేర్చుకుంటున్నారు. ఇప్పటికే పట్టణాల్లో కొంతమంది ప్రైవేట్ గా ఫీజులు చెల్లిస్తూ కరాటేలో శిక్షణ పొందుతున్నారు. గతంలో సర్వ శిక్ష అభియాన్ ద్వారా నిధులు మంజూరు చేసి తరగతులు నిర్వహించారు. యుద్ధ కుంగుఫ్ ,కరాటే, జూడో వంటివి నేర్పించేలా శిక్షకులను నియమించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శిక్షకులు కరాటే క్లాసులు తీసుకుంటున్నారు. శిక్షణ పొందిన విద్యార్థులను సూర్య దినపత్రిక పలకరించగా వారు తమ మనోగతం ఆవిష్కరించారు.

**కరాటే శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుంది.**

**-ఆకారపు సింధు.**



సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల నివారణ కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి. శిక్షణ సమయంలో ఎన్నో మెలకువలను ఆసక్తిగా నేర్చుకుంటున్నాం. వాటిని సాధన చేస్తున్నప్పుడు ఉత్సాహంతో పాటు ఎంతో ఆత్మవిశ్వాసం కలుగుతుంది.

**మెలకువలు నేర్చుకుంటున్నాం.**

**-నిమ్మ స్రవిత.**



కరాటే లో మాస్టర్ ద్వారా చాలా మెలకువలు నేర్చుకుంటున్నాము. ఆత్మవిశ్వాసం పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నా మూడు నెలల నుంచి శిక్షణ పొందుతున్నాము. బాలికలకు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరం చదువుతోపాటు ఇలాంటి శిక్షణలు బాలికల స్వీయ రక్షణకు ఉపయోగపడతాయి.

**కరాటే ఎంతో ఉపయుక్తం.**

**-దోమ్మటి అమూల్య.**

గతంలో నేను ఎలాంటి శిక్షణ పొందలేదు మా విద్యాలయాల్లో కరాటే శిక్షణ నేర్పించడం ఎంతో సంతోషం. మాస్టర్ చెప్పే మెలకువలు ద్వారా చాలా ఆసక్తి పెరిగింది. శిక్షణ ప్రారంభ సమయంలో భయం అనిపించిన తరువాత అలవాటుగా మారింది. ప్రతిరోజు సాధన చేస్తున్నాము భవిష్యత్తులో ఇలాంటి విన్యాసాలు ఎలాంటి సమయంలోనైనా ఉపయోగపడతాయి.

**ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.**

**-కరాటే మాస్టర్ ఆషాడపు సారయ్య.**

బాలికలు ఏదైనా ఆపద సమయంలో ఎదుటివారి నుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై గత కొన్ని రోజులుగా శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ఎవరైనా తమపై దాడి చేయడానికి వస్తే ఏ విధంగా స్పందించాలని అంశంపై మెలకువలు నేర్పిస్తున్నాము. ఉత్సాహంతో శిక్షణలో పాల్గొంటూ కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## -ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16 న జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరుతూ రామగిరి మండలం లో సమ్మె వాల్ పోస్టర్ ను ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం ఆకుల వెంకన్న మాట్లాడుతూ పదేండ్ల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక ప్రభుత్వంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ దేశంలోనే కార్మిక వర్గాన్ని బలి చేస్తున్నారని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నాలుగు కోడ్ లుగా కుదిరించడం కానీ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడం, రైతులు 13 నెలలపాటు ఆందోళనల ఫలితంగా తాత్కాలికంగా పక్కకు పెట్టడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి గిట్టు బాటు ధర లేకుండా పండించిన పంటకు ఫలితం లేకుండా చేసే కుట్రలు చేస్తున్నారని, డీజిల్, పెట్రోల్ ధరల పెంచి సామాన్య ప్రజలు నడ్డి విరిచారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 16 వ తేదీన జరగబోయే సమ్మెను గ్రామీణ బంధును ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు ఎస్.రమేష్, పి.లక్ష్మి, పద్మ, కోమల,పంజా లక్ష్మి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంఫర్ట్ వినయ్ కి విద్యారత్న అవార్డు ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇంగ్లీష్ పాఠశాల కంఫర్ట్ వినయ్ సౌమ్య దంపతులకు విద్యారత్న అవార్డును ప్రముఖ డాన్స్ మాస్టర్ దేవా అందజేశారు. కమాన్ పూర్ మండల కేంద్రములోని మొదటి ఆంగ్ల మధ్యమ పాటశాల కంఫర్ట్ గ్రామర్ స్కూల్ 2001 వ సంవత్సరంలో స్థాపించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ,స్వంత భవనంలో కార్పొరేట్ కు దీటుగా విద్యనందిస్తు,మంచి క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ,కమాన్ పూర్ చుట్టూ ప్రక్కల గ్రామాలకు అతి తక్కువ ఫీజులతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యనందించి వారిని డాక్టర్లు గా,లాయర్లు గా, ఇంజనీర్లు గా,తయారుచేశారు.ఇట్టి సేవలను గుర్తించి బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవకళా బృందం అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పురస్కారం విధ్యారత్న అవార్డును పులిపాక దేవ మరియు వీర్ల ప్రశాంత్ గారి అధ్వర్యంలో పాటశాల ప్రిన్సిపాల్ అర్ణకొండ వినయ్ కుమార్, కరస్పాండెంట్ సౌమ్య ని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జబ్బార్ ఖాన్, అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, మరియు ఉపాధ్యాయులు కుమార్,పర్వీన్,భారతి, అనూష పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఈనెల 21 నుంచి జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ పరిశీలించారు. వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సింగరేణి ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి సౌకర్యం, బారికేడ్ లు, విద్యుత్తు సౌకర్యం, స్నాన ఘట్టాలు, ఆలయ ప్రాంగణమంతయు లైటింగ్ ఏర్పాట్లను సింగరేణి సంస్థ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గోదావరి నదిలో నీరు నిండుగా ఉండటం వలన జాతర జరుగు సమయంలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు కనీస అవసరములు కల్పించాలని, తాత్కలిక మౌళిక వసతులు కల్పించి త్వరితగతిన కెటాయించిన పనులను పూర్తి చేయలని సంబధిత అధికారులను ఆదేశించారు. జీఎం వెంట ఏజీఎం (సివిల్) నాగేశ్వర్ రావు, డిజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, డి.వై.ఎస్పి వసంత్ కుమార్, సీనియర్ సెక్యురిటి అధికారి వీరారెడ్డి ఉన్నారు.

## వైద్య కళాశాలలో ర్యాగింగ్!?

**సూర్య-గోదావరిఖని:**




ఇక్కడి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యకళాశాలను ర్యాగింగ్ అంశం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఓ జూనియర్ విద్యార్థిని సీనియర్లు ర్యాగింగ్ చేశారన్న ఆరోపణలు మంగళవారం ఒక్కసారిగా గుప్పుమన్నాయి. సోమవారం రాత్రి సదరు జూనియర్ విద్యార్థి శిరోజాలు, మీసాలను ట్రిమ్మర్ తో ఇష్టానుసారంగా సీనియర్లు కట్ చేయడంతో ఆ విద్యార్థి అతని తల్లిదండ్రులకు చెప్పుకోవడంతో ఈ ఘటన వెలుగు చూసింది. పోలీసులు సైతం వైద్య కళాశాలకు వెళ్లి ఆరా తీసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సీనియర్లపై చర్యలు తీసుకోవాలంటూ జూనియర్ విద్యార్థులు కాసేపు కళాశాలలో ఆందోళన చేసినట్లు తెలుస్తోంది. వైద్య కళాశాల ప్రిన్సిపల్ స్థానికంగా ఉండకపోవడం, వారంలో ఏదో ఒక రోజు వచ్చి వెళుతుండడంతో ఇక్కడి వైద్యులకు గాని, పిల్లలకు గాని ఏమైనా సమస్యలు ఉంటే చెప్పుకోలేని దుస్థితి ఉందంటూ పలువురు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.

# దాచారంలో ప్రభుత్వ భూమిలో కాలువ తీయడాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలేవి

**- తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన. యువజన సంఘాల నాయకుడు ఒంటి పై కిరోసిన్ పోసుకొని ఆత్మ హత్యయత్నం**



**సూర్య.ఇల్లంతకుంట.**

మండలం లోని దాచారం ప్రభుత్వ భూమిలో కాలువ తీయకుండా ఆడుకుంటున్నసిద్దిపేట జిల్లా విఠలాపూర్ గ్రామ నలుగురు వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటయించి రైతులు,యువజన సంఘాల నాయకులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తూ, యువజన సంఘాల నాయకుడు ఒంటి పై కిరోసిన్ పోసుకొనే యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలం లోని దాచారం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో 300 మీటర్ల కాలువ తీయకుండా సిద్దిపేట జిల్లా విఠలాపూర్ 4 వ్యక్తులు అడ్డుకుంటే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాలువ నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటా మని అధికారులు హామీ ఇవ్వడం తో ధర్నాను విరామింపజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గజ్జల బాలలింగం, దుర్గయ్య, నర్సయ్య, శ్రీనివాస్, మారవేణి చంద్రశేఖర్, కను కయ్య, ఉప్పులజీవన్ రెడ్డి, కోడూరి సుమన్, చీరవేణి బాబు, సూదులకిషన్, మ్యా కల మల్లేశం, యువజన నాయకులు మా మిడి హరీ ష్, దండవేణ రజినీకాంత్,గజ్జల శ్రీని వాస్,కోమటిరెడ్డిఅనిల్,భూమేష్ పాల్గొన్నారు.




## ఆంగ్లభాష నైపుణ్యాలభివృద్ధిలో ఎల్టా కృషి అభినందనీయం

**సూర్య సిరిసిల్ల టౌన్**

స్థానిక గీతా నగర్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాషలో నాటిక,స్పెల్ విజార్డ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈఓ రమేష్ కుమార్ హాజరై ఆంగ్ల భాష నైపుణ్యాల కోసం ఎల్టా చేస్తున్న కృషిని అభినందించారు.మోడల్ స్కూల్ ,కేజీబీవీ విభాగంలో డ్రామా కాంపిటీషన్స్ లో మోడల్ స్కూల్ రహీంఖాన్ పేట విద్యార్థులు,జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో డ్రామా కాంపిటీషన్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవునూర్ విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారు.స్పెల్ విజార్డులో మోడల్ స్కూల్, కేజీబీవీ భాగంలో వి.శ్రావ్య రుద్రంగి,జిల్లా పరిషత్,ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముచ్చర్ల కు చెందిన కే.నవదీప్ కుమార్ మొదటి స్థానంలో నిలిచారు. త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా అధ్యక్షులు చేరాల తిరుపతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సిరిసిల్ల విద్యాసాగర్ ని ఎల్టా రాజన్న సిరిసిల్ల జిల్లా తరఫున జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా సన్మానించా రు.ఈ కార్యక్రమంలో ఎల్టా ప్రెసిడెంట్ చేరాల తిరుపతి ,ప్రధాన కార్యదర్శి రాజు లింగాల, గన్నమనేని శ్రీనివాసరావు స్టేట్ కౌన్సిలర్,ఎంఈఓ దూస రఘుపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శారద ఎల్టా సభ్యులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల డిపిఆర్ఓ బదిలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎన్నికల బదిలీల నేపథ్యంలో డిపిఆర్ఓ మామిండ్ల దశరథం సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కి బదిలీ అయ్యారు.ఈ మేరకు ఆ శాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సమాచార హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ హెూదాలో మామిండ్ల దశరథం కొనసాగుతు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి బాధ్యతలు చూస్తున్నారు.తన స్వగ్రామం ఇదే జిల్లాకు చెందిన కొనరావుపేట మండలం కొలనురు గ్రామానికి చెందినవారు.జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఐదు సంవత్సరాలుగా సేవలు అందించారు.వీరు సిద్దిపేట,కరీంనగర్, కామారెడ్డి, జగిత్యాల పౌర సంబంధాల అధికారి గాను పనిచేశారు.జిల్లాలో సమర్థవంతంగా విధులు నిర్వహించి గుర్తింపు పొందారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రత్యేక డాక్యుమెంటరీ రూపొందించా రు.మీడియాను ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో విశేష కృషి చేశారు.కరీంనగర్ డిపిఆర్ఓ ఆఫీస్ లో అదనపు పౌర సంబంధాల అధికారినిగా పనిచేసిన శారదను జిల్లా ఇన్చార్జ్ గా నియమించారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లాకు వీరు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అభినందన తెలియజేశారు.

## ఈనెల 15 నుండి పట్టణ పద్మశాలి యువజన సభ్యత్వ స్వీకరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పద్మశాలి సంఘం కార్యాలయంలో పద్మశాలి యువజన సంఘం యొక్క సాధారణ సమావేశాన్ని అధ్యక్షులు గుండ్లపెల్లి పూర్ణచందర్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గుండ్లపెల్లి పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి గెంట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం కోసం సంఘం యొక్క నూతన సభ్యత్వాలు నమోదు చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఇందు కోసం పట్టణంలో ఉన్నటువంటి పద్మశాలి యువకులు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్నటువంటి ప్రతి ఒక్క పద్మశాలి యువకుడు ఇట్టి సభ్యత నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.నూతన సభ్యత్వ రుసుమును రూ.250 రూ నిర్ణయించడం జరిగింది.ఇదివరకే సభ్యత్వం ఉన్నటువంటి ప్రస్తుతం 35 సం.ల లోపు ఉన్నట్లయితే వారు రూ.150/- చెల్లించి వారి సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు.సభ్యత్వం చేసుకొనదలచిన వారు వారి యొక్క రెండు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ దరఖాస్తు ఫారం సమర్పించాలి అన్ని నియమాలు పద్మశాలి యువజన సంఘం యొక్క నియమ నిబంధనలకు లోబడి ఉండగలవు.కావున అర్హులైన ప్రతి ఒక్క పద్మశాలి యువకులు సభ్యత్వ నమోదులో పాల్గొని సంఘ బలోపేతం కొరకు పాటుపడవల్సిందిగా కోరారు.ఇట్టి సభ్యత్వ నమోదును తేదీ: ఈనెల 15 నుండి మార్చి ఒకటో తేదీ వరకు పద్మశాలి సంఘ కార్యాలయంలో సమర్పించగలరు.ఈ సమావేశంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మండల సత్యం,సాంస్కృతిక కార్యదర్శి వేముల ప్రకాష్,కార్యనిర్వాహక కార్యదర్శి వాసం శివశంకర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



## చలో నల్గొండ బహిరంగ సభకు భారీగా తరలివెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య వేములవాడ టౌన్**

తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వేములవాడ అర్బన్ నుండి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ ఎంపిపి బూర బాబు,వేములవాడ అర్బన్ జడ్పీటీసీ మ్యాకల రవి, వైస్ ఎంపీపీ %= జ% రావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వేములవాడ అర్బన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో భాజపా జాతీయ నేత

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భాజపా జాతీయ నేత, మధ్య ప్రదేశ్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి పి. మురళీ ధర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు వారి వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ ఇతర నాయకులు ఉన్నారు.




## నాటు బాంబు పేలి గేదేకు తీవ్ర గాయాలు

**సూర్య కోనరావుపేట**



వేటగాళ్ల నాటుబాంబులకు మూగ జీవాలు బలవుతున్నాయి. కోనరావుపేట మండలం మరిమడ్లలో నాటుబాంబు పేలి గేదెకు తీవ్ర గాయాలయ్యాయి.. మరిమడ్ల శివారులో వేటగాళ్లు అడవిపందుల కోసం పెట్టిన నాటు బాంబుకు గేదె బలైంది. రోజు మాదిరిగానే గేదెలు మేత కోసం శివారులోని వెళ్ళి మెస్తుండగా గ్రామానికి చెందిన కోల శ్రీనివాస్ గెదే నాటు బాంబు నోట కరవగా ఒక్కసారిగా పేలి ముఖం చిట్లిపోయింది. సమారు రూ.80 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. మూగజీవాల పై రెచ్చిపోతున్న వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై పోలీస్ స్టేషన్లో బాధిత రైతు పిర్యాదు చేసి ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన గీకురు శేఖర్ అకాల మరణం చెందదంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరు మహేష్ పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఎల్లాల ఆదిరెడ్డి, నాయకులు సోమిడి శ్రీనివాస్, గడమల్ల గంగారాం, తిరుపతి రెడ్డి, తాంద్ర వేణుగోపాల్, నల్లాల అఖిల్, గుండేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచండి...

**- ఉపాధ్యాయులకు, అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ధైర్యాన్ని, భరోసా ను కల్పిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారి ఉన్నతీకి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం సాయంత్రం %×ఊజ% సమావేశ మందిరంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కే.జి.బి.వి. తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ప్రత్యేక అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద కనబరచి భరాసా కల్పించి పరీక్షలకు సనద్దం చేయాలని అన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయ వర్గం కృషిచేయాలని, పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకొని చదివించాలనీ తెలిపారు. తొలుత విద్యార్థి యొక్క సైకాలజీ తెలుసుకొని ఆ విద్యార్థిని చదువు వైపు కల్పించాలని సూచించారు. విద్యార్థులను స్వంత పిల్లల్లా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలనీ అన్నారు. వచ్చే నెల లోగా చదువులో వెనుకబడిన విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలకు సక్రమంగా వెళ్తున్నది, లేనిది ఆయా హాస్టల్ వార్డెన్ లు ప్రధాన ఉపాధ్యాయ లను కలిసి తెలుసుకోవాలనీ అన్నారు. ఉపాధ్యాయులు చదువు నేర్పించడం పాటు రానున్న ఎన్నికల విధులు, పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యే రీతిలో బోధించడం, చదివించడం జరగాలని, వారిని ఉన్నత స్థాయికి తీసుకు రావలసిన బాధ్యత గురువు లాపై ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, పేద వర్గాల పిల్లలు ప్రభుత్వ బడులకు రావడం జరుగుతుందని, వారికి మంచి బోధన అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. స్వంత పిల్లల్లా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా బిసి, మైనార్టీ సంక్షేమ అధికారి సాయిబాబా, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ గాలిమాటలు కాదు... నిజమేంటో నిరూపించు

## - మెడిగడ్డకు సబ్ కాంట్రాక్టు ఇచ్చారా..ఇస్తే ఎవరికి ఇచ్చారో బండి సంజయ్ తేల్చాలి

## - కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎల్అండ్ టీ సంస్థ కరీంనగర్ మాజీ ఎంపీ బెదిరించడంతో అతడి బంధువులకు సబ్ కాంట్రాక్టు ఇచ్చారని, సబ్ కాంట్రాక్టు పనులు చేసిన వారిని అరెస్టు చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గాలి మాటలు మాట్లాడుతున్నారని గిసొంటి సోయిలేని మాటలు మానుకుని అసలు నిజాలేం టో బండి సంజయ్ నిరూపించాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ హోదాలో ఉండి బండి సంజయ్ మతిలేని మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎంపీ హోదాలో ఉన్న వ్యక్తి ప్రతి మాటకు ఒక పద్ధతి ఉంటుందని, కానీ బండి సంజయ్



ఇలా అడ్డగోలు గా గాలిమాటలు మాట్లాడితే ప్రజలు పట్టించుకోరని పేర్కొన్నారు. బండి సంజయ్‌ని సూటిగా అడుగుతున్న ఎల్ అండ్ టి సంస్థ మేడిగడ్డ సబ్ కాంట్రాక్టు ఎవరికి ఇచ్చిందో తెలిస్తే పేరు బయట పెట్టాలని, అసలు మాజీ ఎంపీ ఎవరో, అతడి బంధువులు ఎవరో చెప్పాలని,బండి సంజయ్ ఎవరిని అన్నారో చెప్పాలని అన్నారు. బండి సంజయ్‌కి ధైర్యం లేదు...ఆరోపణలు చేస్తే ధైర్యంగా నిజాలు చెప్పాలని పేర్కొన్నారు. నేను 2014-2019 వరకు ఎంపీగా ఉన్నానని, అంతకు ముందు పొన్నం ప్రభాకర్, కేసీఆర్, చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఎల్.రమణ ఎంపీలుగా ఉన్నారని ఇందులో ఎవరి బంధువులకు మేడిగడ్డ బ్యారేజ్ సబ్ కాంట్రాక్టు ఇచ్చారో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు.బండి సంజయ్ ఎల్అండ్ టి సంస్థ సబ్ కాంట్రాక్టు ఇచ్చిందా లేదా అనే విషయాన్ని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గారిని అడిగి బయట పెట్టాలని అన్నారు. ఎంపీగా గెలిచి ఐదేళ్లు అవుతున్నా బండి సంజయ్‌కి ఐదేళ్లలో ప్రజలు గుర్తుకు రాలేదని ఇప్పుడు ఎన్నికలు రాగానే మళ్లీ బండి సంజయ్‌కి ప్రజలు గుర్తుకు వచ్చారని, ఐదేళ్లలో ఐదు కొత్తల నిధులు తేలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి ఖాయమని గ్రహించి బండి సంజయ్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# జె.ఇ.ఇ మెయిన్స్ లో ఎస్. వి. జెసి విజయదుంధుభి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని ఎస్.వి. జెసి జూనియర్ కళాశాలలో జె.ఇ. ఇ మెయిన్స్లో జి. సాత్విక్ 90.8 పర్సంటైల్తో విజయ కేతనం ఎగురవేశాడు. దీనితో పాటు 85,81,79, 77 పర్సంటైల్‌తో విద్యార్థులు విజయాన్ని సాధించారు. ఈ ఫలితాల విజయోత్సాహంలో కలశాల -చైర్మన్ మహిపాల్రెడ్డి. డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రీష్ట వంగళ సంతోష్ రెడ్డి పాల్గొని విద్యార్థులు సాధించిన విజయానికి పుష్పగుచ్ఛం మెమెంటోలతో సత్కరించి దీనికి సహకరించిన విద్యార్థుల తల్లితండ్రులని వారి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియచేశారు విద్యార్థుల ఉన్నతి కోసం మా కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కలశాల డైరెక్టర్లు హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డిలు పేర్కొన్నారు.

# మొదటి విడత పరీక్ష ఫలితాలలో "అల్ఫోర్స్" కు పర్సంటైల్ పంట



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

IIT-JEE (MAIN)-2024 మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేయబడ్డాయి. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారు. బి.అదిత్యారావు 99.85 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలువగా జి.శ్రీహాస్ 99.74, సుబోద్ చౌధరి 99.59, యమ్. శ్రీరామ్ 99.42, ప్రణీత్ 99.20, నిఖేశ్ చోప్రా 99.08. ఏ. శివవరుణ్ 99.05, అనూహ్య 98.99, రఘు వీర రెడ్డి,98.96,సత్య అమూల్య 98.95, విశాల్ రెడ్డి 98.94, షఫీక్ 98.94, శివశంకరవరప్రసాద్ 98.91, శ్రీనిధి 98.83, యమ్.ప్రహర్ష 98.83, పునీత్ మనోహర్ 98.83, రవి చంద్ర 98.42,కార్తిక్ 98.19 సాధించారు. అనేక మంది విద్యార్థులు 90 అ పై పర్సంటైల్ సాధించడం విశేషం. రెండవ విడత ఫలితాలలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారనీ అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. రాబోయే IIT (Adv), నీట్ ,ఎంసెట్ లో కూడ మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు. IIT-JEE (MAIN) ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన అల్ఫోర్స్ ఆణిముత్యాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిజేశారు.

# బలహీన వర్గాల హక్కుల రక్షణలో బీఆర్ఎస్ విఫలం

## - త్వరలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్, మండల పరిషత్ అధ్యక్ష పదవి భర్తీ..

## - ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



బలహీనవర్గాల హక్కుల రక్షణలో బిఆర్ఎస్ విఫలమైందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు సాధారణంగా ఏ పోస్టు ఖాళీ అయితే అదే వర్గానికి చెందిన వారిని ఆరు నెలల్లో నియమించాలి, జగిత్యాల మండల పరిషత్ చైర్పర్సన్ మరణంతో అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడింది, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ రాజీనామా చేయడం తో ఖాళీ ఏర్పడిందన్నారు. మండల పరిషత్ అధ్యక్ష పదవిలో భర్తీ చేయకపోవడంతో మూడు సంవత్సరాలు, మున్సిపల్ చైర్ పర్సన్ పదవిలో ఏడాది కాలంగా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు కొనసాగుతున్నారన్నారు. ఖాళీ అయిన స్థానాలు భర్తీ చేయక పోవడంతో మహిళలకు కేటాయించిన రిజర్వేషన్, హక్కులు కోల్పోతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కెసిఆర్,కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడు చట్టంలో మార్పు చేయించి, మున్సిపల్ చైర్పర్సన్, మండల పరిషత్ లో అధ్యక్ష స్థానం ఎందుకు భర్తీ చేయలేదు అని ప్రశ్నించారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ , జగిత్యాల రూరల్ మండల పరిషత్ లో బీఆర్ ఎస్ ఆధిక్యం ఉండి కూడా బలహీన వర్గాలకు కేటాయించిన స్థానం భర్తీ చేయాలనే ఆలోచన ఎమ్మెల్యేకు లేదన్నారు. జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెడితే, వైస్ చైర్మన్ ను ఎలా కాపాడాలని ఎమ్మెల్యే ఆలోచించారే తప్ప బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం చొరవ చూపి, ఖాళీ అయిన స్థానాలు భర్తీ చేసేందుకు చొరవ తీసుకోలేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు రు.1 లక్ష పథకం తెర పైకి తెచ్చారని దుయ్యబట్టారు. చైర్ పర్సన్, మండల పరిషత్ అధ్యక్ష పదవి భర్తీ చేయకుండ అడ్డుగా ఉన్న నిబంధలను మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లగానే, మార్పు చేశారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. త్వరలో మున్సిపల్ చైర్ పర్సన్ పదవితోపాటు, మండల పరిషత్ అధ్యక్ష పదవి కి ఎన్నికలు జరుగనున్నాయి. బలహీన వర్గాల ప్రజల హక్కుల రక్షణ కోసం అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ (02)**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు బోనాలు సమర్పించుకునేందుకు బారులు తీరారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన ప్రసాదాలు నైవేద్యంగా వండుకొని బోనం మొక్కు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి.

## అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను

# సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చైతన్య పరచాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లాలోని ప్రభుత్వ అంధుల, బధిరుల అశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల విధులపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ అంధుల మరియు బధిరుల ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు వారంలో 5రోజులు సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహించి ఆ పిల్లలను చైతన్య



పరచాలని ఆదేశించారు. ఏదైన విషయం గురించి చదివే దానికన్న, దానిని విని చూడడం ద్వారా ఆ విషయం త్వరగ చేరుకుంటుంద కాబట్టి ప్రభుత్వ అంధుల, బధిరుల అశ్రమ పాఠశాలల్లో చదివే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, సాంస్కృతిక సారధి కళాకారులు వారంలో 5 రోజులు అంధుల,బదిరుల ఆశ్రమ పాఠశాలలకు వెళ్లి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పరిశుభ్రత, రోజువారి అలవాట్లు మరియు స్నేహిత కార్యక్రమాల గురించి ఆటపాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని ఇతర సారధి కళాకారులు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి, సి సెక్షన్ కాన్పుల వల్ల కలిగే ఇబ్బందులు మహిళల్లో రక్తహీనత తీసుకో వాల్సిన జాగ్రత్తలు, ఆస్పత్రుల్లో ముహూర్తపు జననాలు, బాలల సంరక్షణ వారి ఆరోగ్యం, స్నేహిత స్నేహిత గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన విద్యా విధానం, ఆస్పత్రుల్లో ఆధునిక సదుపాయాలు, సురక్షిత నేటి వినియోగం,



హెల్మెట్ డ్రైవింగ్, జెండర్ ఎడ్యుకేషన్, పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు, ఎలాంటి ఆహారం తీసుకోవాలి, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టి ఆహారం మొదలగు కార్యక్రమాలను, ప్రభుత్వ పాఠశా లల్లో డిజిటల్ విధానం ద్వారా అందిస్తున్న విద్య, పచ్చదనం పరిశుభ్రత మొదలగు కార్యక్రమాల గురించి క్లుప్తంగా విశధీకరించేలా ఆట పాట కార్యక్రమాల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా గాని నృత్య రూపకంగా గాని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారు లకు కలెక్టర్ సూచించారు. సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో, ఎప్పటికప్పుడు ప్రజల ఆలోచన విధానాలకు తగ్గట్టుగా ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీమ్, జిల్లా సాంస్కృతిక సారది 22 మంది కళాకారులు వడ్లకొండ అనిల్, దుర్గ మురళి,జి.కోమల, వొల్లాలవాణి టి.రాజు, ఎం.సౌమ్య, ఎండి నిజాముద్దీన్,కె. తిరుపతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.